
-గుమ్మా ప్రసాదరావు

# నింగి- నేల



"ఏమండీ! పెళ్ళికి ముందు నేనొక ఉద్యోగానికి దరఖాస్తు ఇచ్చాను. వాళ్ళు ఇంటర్వ్యూకి రమ్మని పిలిచారట. వెళ్ళనా?" అంది భర్త మోహనరావుతో అపర్ణ.

భార్య ఆ మాట అంటే ఆశ్చర్యపోయాడు మోహనరావు. సంసార జీవితంలో పడి ఇంకా నెల రోజులు కాలేదు. పై ఊరిలో ఉద్యోగం అంటే ఎడబాటు. అందుకా వివాహం చేసుకున్నది?

"అపర్ణా! నేటి తరం ఆడ పిల్లలు కేవలం జ్ఞానార్జనకోసమే చదవటం లేదు. ఉద్యోగాలు చేసి పురుషుల స్థాయికి ఎదగాలనుకుంటున్నారు. అలాంటి ప్రతి స్పర్థ భావన తప్పు కాదు. స్త్రీలు ఆర్థిక స్వాతంత్ర్యం కోరుకోవడం నేరం కాదు. అయితే మన పెళ్ళి జరిగి ఎన్నాళ్లయింది? ఇప్పుడు వేరేచోట నీకు ఉద్యోగం అవసరమా? ఇంటి మీద మనసైతే ఒకమారు వెళ్ళిరా. అంతే కాని ఉద్యోగం కోసం ప్రాకులాడకు" అన్నాడు మోహనరావు.

"నాకు తెలుసు. ఈ దేశంలో ఆడ పిల్లలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లేవు. స్త్రీలు అశక్తులు, తోలు బొమ్మలు. నా అవసరాలు ఏమిటో మీరు అర్థం చేసుకోలేరు" అపర్ణ రోదిస్తూ వెళ్ళిపోయింది.

* * *

అందరు ఆడ పిల్లలలాగే అపర్ణ కూడా పెళ్ళి చేసుకుని తల్లిదండ్రులకు దూరమై అత్తవారింటికి వెళ్ళింది.

వెంకటరావు పెద్దగా ఆస్తిపాస్తులున్నవాడు కాదు. చేస్తున్నది సామాన్యమైన ఉద్యోగం, అపర్ణను చదివించడంలో అతను ఎవరికంటే వెనుకబడలేదు. అపర్ణ చిన్నతనం నుంచే విపరీతంగా ఆలోచించేది. తన తల్లిదండ్రులకు ఆసరాగా నిలబడాలి. చదువుకుని ఉద్యోగం చేసి వార్థక్యంలో కన్నవారిని కంటికి రెప్పలా కాపాడాలి. ఔను, వారికి తను ఒక్కర్తే సంతానం. ఈ కాలంలో ఆడ పిల్లలు మగవాళ్ళతో సమానం. అందువలన కొడుకుల్లేరనే చింత తన తండ్రికి ఉండకూడదు.

ఆడ పిల్ల జీవితం వివాహంతో ముడిపడి ఉందని, కన్నవారికి దూరమవ వలసి వస్తుందని ఆమె ఆలోచించలేదు.

"అమ్మా! రామమూర్తిగారనే ఆయన విశాఖపట్నంలో ఉంటున్నారు. అతను కాలేజిలో పనిచేస్తున్నారు. వారి అబ్బాయి మోహనరావు. అక్కడే అతడూ ఉద్యోగం చేస్తున్నాడు. మనకు అన్ని విధాలా తగిన సంబంధం అని చంద్రశేఖరంగారు చెప్పి నన్ను వారి దగ్గరకు తీసుకువెళ్లారు. రామమూర్తిగారు వారి అబ్బాయి నిన్ను చూసుకోవడానికి వస్తున్నారు" అన్నాడు వెంకటరావు కుమార్తెతో.

అంతకు పదిహేను రోజుల ముందే అపర్ణ ఒక ఉద్యోగానికి అప్లికేషన్ పంపిస్తూ తల్లీదండ్రికి నమస్కరించింది. "అమ్మా! నీ ప్రయత్నం సఫలం కావాలని దేముడ్ని ప్రార్థిస్తున్నాను. ఆడ పిల్లలు కూడా ఉద్యోగాలు చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి" అన్నారతను.

"నాన్నా!
ఇంతకాలం నేను మీకో విషయం చెప్పలేదు. పెళ్ళి చేసుకుని మీకు దూరమవాలన్న తలంపు నాకు లేదు. మీకు కొడుకులు లేని లోటు నేను పూరిస్తాను. నా పెళ్ళి మాట తలపెట్టకండి" అంది అపర్ణ.

"అదేం మాట తల్లీ! వివాహం స్త్రీకి పరిపూర్ణత నిస్తుంది. ఎంతకాలం నిన్ను మేం ఈ ఇంట్లో వుంచుకోగలం? నీవు పెళ్ళిచేసుకుని పిల్లా పాపలతో కళకళ లాడాలని మేం కోరుకుంటున్నాం. ఈ సంబంధం చాలా మంచిదని చంద్రశేఖరంగారు అంటున్నారు. పిచ్చి పిచ్చి ఆలోచనలు మానేయి" అంది వెంకటరావు భార్య కనకలత.

ఆడ పిల్లలు మగ పిల్లలతో సమానమనడం బూటకం. ఆడపిల్లలకు కన్న తల్లిదండ్రులే స్వాతంత్ర్యం ఇవ్వరు. అపర్ణ నిరాశ పడింది.

* * *

అపర్ణ పెండ్లి బాగానే జరిగింది. పిల్ల పెళ్ళికి వెంకటరావు భార్య ఒంటి మీద నగలను అమ్మివేసాడు. కనకలత బాధపడకుండానే తన నగలను ఇచ్చి వేసింది. ఇంకా డబ్బు అవసరమైతే వెంకటరావు దొరికిన ప్రతీచోటా అప్పులు చేసాడు. అపర్ణకు కష్టం కలిగింది. ఈ అప్పులు తండ్రి తీర్చగలడా?

అత్తవారింట అడుగుపెట్టిన నెల రోజులలోపునే ఆమె అప్లైచేసిన ఉద్యోగానికి ఇంటర్వ్యూ పిలుపు వచ్చింది. అపర్ణ తండ్రి ఆ విషయం ఫోనులో చెప్పి "ఇప్పుడు నీకా అవసరం లేదుగా" అన్నాడు.

ఆ వార్త వినగానే అపర్ణ ఆనంద పడింది. ఇంక నీకెందుకు ఉద్యోగం అన్న తండ్రి ధోరణికి బాధ పడింది. పెళ్ళి చేసుకుంటే ఉద్యోగం చేయకూడదా?

* * *

అపర్ణ జీవితం ఒడుదుడుకులు లేకుండా సాగిపోతున్నది. అత్తమామల ఆదరణకు కొదువ లేదు. భర్త అనుకూలుడు. ఒక వివాహిత స్త్రీ ఇంతకంటే వేరేమిటి కోరుకుంటుంది? అయినా ఆమెలో తీరని ఆవేదన గూడుకట్టుకుంది. తన ఆశలు అడియాశలయ్యేయి. తన ఆకాంక్షలు అటకెక్కాయి. తను తనను కన్న వారికి ఎలాంటి సహాయము చేయలేకపోతున్నది. వాళ్ళు ఆర్థికంగా చితికిపోయారని తెలిసినా ఉపేక్షించి వుండవలసి వస్తున్నది. ఇది ఆత్మద్రోహం కాదా? అపర్ణ పరిపరి విధాల పరితపించేది.

కాలచక్ర గమనంలో రెండేళ్ళు వెనక్కు వెళ్ళిపోయాయి. అరవింద్ ఆ ఇంటిలో ప్రవేశించాడు. వాడి బోసి నవ్వులు, చిన్నారి చేష్టలతో ఇంటిలో వాతావరణం మారిపోయింది. మోహనరావుకి తండ్రినయ్యేనన్న ఉత్సాహం. ఆ స్థితిలోనూ అపర్ణ సంతోషాన్ని వారితో పంచుకోలేకపోయేది. ఏమీ చెయ్యలేకపోతున్నానే అన్న బాధ, ఏదో చెయ్యాలన్న కోరికల మధ్య ఊగిసలాడుతున్నది. కూతురికి కొడుకు పుట్టాడని తెలిసిన వెంకటరావు దంపతులు వచ్చారు. వాళ్ళకు రెండు పూటలు మంచి భోజనం పెడితే వారి దుఃఖం తీరేదా?

"నీవు పుట్టిన సంగతి విని మీ అమ్మమ్మ తాతగారు ఆనాడు వచ్చి నీ మెడలో చిన్న గొలుసు వేసారు. మేమూ ఉన్నాం, చిన్న మెత్తు బంగారం కూడా ఇవ్వలేకపోతున్నాం" అంటూ వారు వాపోయారు.

* * *

"ఉంది, అపర్ణా! ఏ సమస్యకైనా పరిష్కారం ఉండి తీరుతుంది. అయితే నీవొక విషయం గుర్తుంచుకోవాలి.

ఇప్పుడు నీవు నీకన్నవారికి పరాయి దానివి. నీవు సంపాదించి వారికి సహాయం చేయాలనుకున్నా అందుకు ఎన్నో ప్రతిబంధకాలుంటాయి. ఇది నా డబ్బు, నా ఆర్జన అని వేరు చేయలేవు. నీ భర్త అనుమతి లేనిదే దానిని ఖర్చు చేయలేవు. తెగించి చేస్తానంటే మనస్పర్థలు తప్పవు. ఆడది అలాంటి పరిస్థితుల్లో ఏకాకి అవుతుంది. అంటాకుములున్నా సామెత తెలుసుగా. పురుషులకున్న స్వేచ్ఛ గృహిణిలకుండదు. నీ పరిస్థితికి నేను జాలి పడగలను. అంతకు మించి నేనే సహాయము చెయ్యలేను" అంది అపర్ణ స్నేహితురాలు సువర్ణ.

"ఆడపిల్ల అయిన కారణంగా కన్నవారు కష్టాలలో వున్నా కళ్ళు మూసుకు కూర్చోవాలా?"

"నా బుర్రకేం తోచటం లేదు" అంది సువర్ణ.

"సువర్ణా! క్షణం క్రితం నువ్వేమన్నావు? ఏ సమస్యకైనా పరిష్కారం వుండి తీరుతుందనేగా. నువ్వు నాకొక సహాయం చేయాలి" అంది అపర్ణ.

..........

"నీ భర్త వివేక్ మంచి పలుకుబడి కలవాడు. నాకేదైనా చిన్న ఉద్యోగం ఇక్కడ ఇప్పించగలడా? నీ సహాయాన్ని నేను జన్మలో మరిచిపోను" అంది అపర్ణ.

"నీవు ఉద్యోగం చేస్తే వీళ్ళు అభ్యంతరం చెప్పక పోవచ్చు. కాని ఆ డబ్బును నీ కన్నవారికి పంపుతానంటే వారు ఒప్పుకుంటారా? దీనివలన నీవు శ్రమపడడమే మిగులుతుంది. ఆలోచించుకో" అంది సువర్ణ.

"సువర్ణా! ముందు ఉద్యోగం దొరకాలిగా. ఆ తరువాత ఏం జరుగుతుందో అన్న ఆలోచన ఇప్పుడెందుకు?"

* * *

సాయంత్రం అయిదు గంటల వేళ అపర్ణ వీధిగుమ్మంలో నిలబడి భర్త రాకకోసం నిరీక్షిస్తున్నది. ఆమెకు ఒక వంక ఆనందంగాను వేరొక వంక భయంగాను ఉంది. సువర్ణ మాట నిలబెట్టుకుంది. తనను ఉద్యోగంలో చేరమంటూ ఒక ప్రయివేటు కంపెనీనుంచి ఈ మధ్యాహ్నమే ఆర్డర్లు వచ్చాయి. భర్తకు ఇంతవరకు తాను ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న విషయం చెప్పకుండా గోప్యంగా ఉంచింది. ఇప్పుడతనికి విషయం చెప్తే సంతోషిస్తాడా లేక మండిపడతాడా? ఆ ఇంటి పరిస్థితులను దృష్టిలో వుంచుకుంటే ఆమె ఉద్యోగం చేయవలసిన అవసరం లేదు. నీవు ఉద్యోగం చేయడం నాకు ఇష్టం లేదని అతనంటే...

మరి ఆలోచించలేకపోయింది అపర్ణ.

ఇంతలో మోహనరావు వచ్చాడు. అతని చేతిలోని బేగ్ అందుకుని అతని వెనుక నడవసాగింది. అతను కాళ్ళూ చేతులూ ముఖం కడుక్కుని రాగానే ఉద్యోగం దొరికిన విషయం చెప్పాలనుకుంది. అయితే, అంతలోనే ఇంటి ముందు ఆటో ఆగింది. ఎవరా అని వెనుతిరిగి చూసింది.

అందులోంచి దిగిన సువర్ణ అతని భర్త రంగథామ్‌ని చూడగానే ఆమె పై ప్రాణాలు పైనే పోయాయి. వేరొక సమయంలో తనకు ఉద్యోగం ఇప్పించినందుకు కోటి కోటి ధన్యవాదాలు చెప్పి వుండేది. వాళ్ళు రాగానే ఆ విషయం వాళ్ళే ఎత్తుతారు. అప్పుడు తన భర్త ఏమనుకుంటాడు.

వారిని చిరునవ్వుతో లోనికి ఆహ్వానించాలని వెనుతిరిగింది. అంతలోనే మోహనరావు ముందుకొచ్చి రంగథామ్ దంపతులను సాదరంగా లోనికి తీసుకువెళ్ళాడు.

"అపర్ణగారు, మీరు అదృష్టవంతులు. మంచి ఉద్యోగం దొరికింది. ఈ సాయంత్రమే ఆ కంపెనీ ఎం.డి.నాకు ఫోన్ చేసి చెప్పాడు. మీకు ఆర్డర్లు అందాయా?"

మోహనరావుకి అర్థంకాలేదు. తన భార్యకు ఉద్యోగం దొరకడమేమిటి? ఆ విషయం ఆమె తనతో చెప్పనే లేదే?

"ఏమండీ! సువర్ణ నా చిన్ననాటి స్నేహితురాలు. చిన్నప్పటి నుంచి నాకు ఉద్యోగం చేయాలన్న కోరిక ఉందని ఆమెకు తెలుసు. మేం నీకు ఉద్యోగం ఇప్పిస్తాం అంది. సరేనన్నాను. ఇవాళ ఆర్డర్లు వచ్చాయి. మీకు చెప్పాలనుకుంటూ వుండగా వీళ్ళు వచ్చారు" అంది అపర్ణ. తప్పు



"ఆ పిల్ల అంతగా ఆరాటపడుతూ వుంటే అభ్యంతరం ఎందుకు చెప్తావు. ఉద్యోగం చేయాలన్న ఉబలాటం వుంది. నాలుగురోజుల్లో సాదకబాదకాలు తెలుస్తే అప్పుడే ఉద్యోగం మానేస్తుంది"

చేసానన్న భావన ఆమెకు కలిగింది మొదటిసారిగా.

రంగథామ్ దంపతులు కొంతసేపు కూర్చుని కాఫీలు త్రాగి వెళ్ళిపోయారు. అపర్ణకు ఉద్యోగం దొరికిందని విన్న మోహనరావులో ఎలాంటి ప్రతి క్రియా లేదు. ఎక్కడ ఉద్యోగం జీతం ఎంత అనే మౌలిక ప్రశ్నలు కూడా అతను వేయలేదు.

ఆ తరువాత అపర్ణ ఉద్యోగపు ఆర్డరు కాగితం భర్త చేతికిచ్చి "క్రితంసారి సువర్ణ మన ఇంటికి వచ్చినప్పుడు 'చిన్నతనం నుంచి ఉద్యోగం చేస్తానని ఉవ్విళ్ళూరేదానివి. మరి ఎందుకు చేయడం లేదు' అని అడిగింది. ఉద్యోగం గురించి నేను సీరియస్‌గా ఆలోచించలేదు అని చెప్పాను. నీకు చేయాలని ఉంటే చెప్పు మావారు మంచి కంపెనీలో ఉద్యోగం వేయిస్తారు. మీ వాళ్ళకు ఏమైనా అభ్యంతరమా అంది. నాకు అప్పుడు ఉద్యోగం చేస్తే బాగుండుననిపించింది. మా వాళ్ళకు అభ్యంతరం వుండదులే అన్నాను" అంది.

"అలాగన్నావా? ఆమాట నాతో ఎప్పుడూ అనలేదే. మా అమ్మ పెళ్ళికి ముందు ఉద్యోగం చేసేది. పెళ్ళి కాగానే మానేసింది. మా అక్క నాకన్నా ఎక్కువే చదివింది కాని ఉద్యోగం మాట తలపెట్టలేదు. మా ఇంట్లో ఆడవాళ్ళు ఉద్యోగాలు చేయడం ఎవరికి ఇష్టం లేదు, ముఖ్యంగా నాకు" అన్నాడు మోహనరావు.

అపర్ణ భర్తకు నచ్చచెప్పాలని ప్రయత్నించింది. ఒకవేళ అతను కాదన్నా తను చేస్తుంది. అవకాశం వచ్చింది. తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవలసిన బాధ్యత తనకుంది. కొంతకాలం అతను ముభావంగా వుంటాడు. కోపగించుకుంటాడు. తను వాటన్నిటినీ సహిస్తుంది.

అత్తగారికి చెప్పింది.

"వాడికి ఇష్టం లేని పని ఎందుకు చేస్తావు? పైగా ఇప్పుడు నీకో చంటివాడు వున్నాడు" అంది ఆమె. అపర్ణ నిరశనను ప్రకటించింది. ఆ రాత్రి భోజనం చేయలేదు. పిల్లడు ఏడుస్తున్నా పట్టించుకోలేదు. చివరకు అత్తగారే దిగి వచ్చారు.

"ఆ పిల్ల అంతగా ఆరాటపడుతూ వుంటే అభ్యంతరం ఎందుకు చెప్తావు. ఉద్యోగం చేయాలన్న ఉబలాటం వుంది. నాలుగురోజుల్లో సాదకబాదకాలు తెలుస్తే అప్పుడే ఉద్యోగం మానేస్తుంది" అంటూ కొడుక్కి నచ్చ చెప్పింది.

అయిష్టంగానే ఒప్పుకున్నాడు మోహనరావు. అపర్ణ ఆనందానికి మేరల్లేవు. తెల్లవారగానే లేచి ఇంటి పనులు చేసి పిల్లడి పనులు చేసి డ్యూటీకి వెళ్ళేది. తిరిగి సాయంత్రం రాగానే పనిలో మునిగిపోయేది.

మోహనరావు తన అసమ్మతిని అయిష్టాన్ని ప్రదర్శించడానికి కొత్త మార్గాలను అన్వేషించాడు. ఆఫీసునుంచి రాగానే తల్లి పెట్టిన టిఫిన్ తిని, కాఫీ త్రాగి స్నేహితుల ఇళ్ళకు వెళ్ళి చాలా రాత్రి అయిన తరువాత ఇంటికి వచ్చేడు. పిల్లడు ఏడుస్తున్నా చేరదీసేవాడు కాదు. భార్యతో మాట్లాడే వాడు కాదు.

ఇలా కొంతకాలం తను ప్రవర్తిస్తే భార్య తనను అర్థం చేసుకుని ఉద్యోగం మానేస్తుందనుకున్నాడతను.

ఇలా ఎంతకాలం కొనసాగిస్తాడు. కొన్ని రోజులు గడస్తే తిరిగి మామూలు వాడౌతాడు అని అపర్ణ అనుకుంది.

మొదటి నెల జీతం అందుకుంది. మోహనరావు తన భార్య ఆ డబ్బునేం చేస్తుందో చూడాలనుకున్నాడు. తన తల్లికి తండ్రికి బట్టలు పెడుతుందనుకున్నాడు. తనకు బట్టలు కొంటుందనుకున్నాడు. పిల్లవాడికి బట్టలు కొనదా అనుకున్నాడు. కనీసం అపర్ణ తనకోసం కూడా చీరెలు కొనుక్కోలేదు. ఆ డబ్బు ఎవరికి ఇవ్వలేదు.

నీ జీతం ఏం చేసావు? అని అతనడగలేదు. ఆమె చెప్పలేదు.

మరో రెండు నెలలు గడిచిపోయాయి.

ఇంతకాలంగా ఉపేక్ష చేస్తూ వచ్చిన మోహనరావు మరి ఉండబట్టలేదు. ఇంటి అవసరాలను కూడా భార్య పట్టించుకోవటంలేదు.

"అపర్ణా! మన ఇంటిలో వున్న ఫ్రిజ్ మా నాన్నగారు పదేళ్ళ క్రితం కొన్నారు. అది పాడైపోయింది. రిపేర్లకే ఎక్కువ డబ్బు అవుతున్నది. కొత్తది తీసుకుందామా?" అన్నాడు.

"ఆ మాట నన్నడగాలా?" అంది అపర్ణ.

"నీతోకాక మరెవరితో చెప్పను. నా దగ్గర అంత డబ్బు లేదు. ఓ పదివేలు ఇవ్వగలవా?" అడిగాడు.

"నా దగ్గర చిల్లిగవ్వలేదు. నెలనెలా నా జీతం డబ్బు మా నాన్నగారికి పంపిస్తున్నాను. నా పెళ్ళికి అతను బోలెడు అప్పులు చేసారు. కూతురిగా నా బాధ్యత అని వారికి డబ్బు ఇస్తున్నాను" అంది అపర్ణ.

* * *

"అపర్ణా! నాకు వేరేచోటుకి బదిలీ అయింది. పదిహేను రోజుల్లో వెళ్ళిపోవాలి. ఇప్పుడైనా రిజైన్ చేస్తావా?" అడిగాడు. అతడు కావాలనే ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు.

(మిగతా 19 వ పేజీలో)


# సైన్స్ ట్రిప్

-సి.వి.సర్వేశ్వర శర్మ

భూమి ఒక పెద్ద అయస్కాంతంలా ప్రవర్తిస్తుంది. భూమి లోపల ఏదైనా పెద్ద అయస్కాంతం దాగి ఉందా? అనే అనుమానం కల్గుతూ ఉంటుంది. ఒక పొడవైన అయస్కాంతం చుట్టూ ఇనుప రజును జల్లితే ఆ ఇనుప రజును ఒక క్రమపద్ధతిలో అయస్కాంత బలరేఖల దిశలో సర్దుకుంటుంది.

భూ అయస్కాంతానికి కూడా ఇదే విధంగా బలరేఖలు ఉంటాయి. ఈ అయస్కాంత బల రేఖలు భూ ఉత్తర ధృవం నుండి బయలుదేరి భూ దక్షిణ ధృవాన్ని జేరుతాయి. భౌగోళిక ఉత్తర ధృవంవద్ద అయస్కాంత దక్షిణ ధృవం భౌగోళిక దక్షిణ ధృవం వద్ద అయస్కాంత ఉత్తర ధృవం వున్నాయి. నిజానికి భూమిలో ఎటువంటి అయస్కాంతం దాగి లేదు.

## భూమిలో ఏదైనా అయస్కాంతం ఉందా?



మనం మసులుతున్న భూమి వయసు దాదాపు నాల్గునుండి అయిదు వేల బిలియన్ల సంవత్సరాలు. దుమ్ము, ధూళి, వాయువుల మిశ్రమ మేఘం తనచుట్టూ తాను తిరుగుతూ ఘనీభవించి భూమి ఏర్పడింది. తిరిగే భూమి చిన్న చిన్న కణాలను ఆకర్షించడంవలన భూమి పరిమాణం పెరిగింది.

భూమి లోపలి పొరలు పైపొరల బరువుకు ఎంతో ఒత్తిడికి లోనవుతాయి. దానితో లోపలి భాగం వేడెక్కడం జరిగింది. మన అదృష్టమేమిటంటే ఈ వేడి న్యూక్లియర్ చర్యలు జరిగేందుకు కావలసినంతగా వేడి ఎక్కలేదు. అలా జరిగి ఉంటే భూమి కూడా ఒక నక్షత్రం అయి ఉండేది.

భూమి లోపలి వేడి అచటి భాగాన్ని కరిగించడానికి సరిపడుతుంది. ఈ కారణంగానే భూమి మూడు భాగాలుగా ఉంది. కేంద్ర మండలం (కోర్), భూప్రావారము (మాంటిల్), భూపటలం (క్రష్టు)గా ఏర్పడింది.

బరువైన మూలకాలైన ఇనుము, నికెల్ వంటివి భూకేంద్రంలో మునిగిపోయాయి. తేలిక మూలకాలు భూప్రావారము, భూ పటలంలో ఉండిపోయాయి. భూమి కేంద్రంలో వున్న పదార్థాలవల్ల భూమికి అయస్కాంత స్వభావం వచ్చిందని నమ్ముతున్నారు.

భూకంపం వచ్చినప్పుడు షాక్ తరంగాలు అన్ని దిశల్లోను పంపబడతాయి. ఈ తరంగాలు భూకేంద్రానికి వెళ్ళి భూఉపరితలానికి వస్తాయి. ఈ తరంగాల అధ్యయనంవల్ల భూకేంద్రం ఘన స్థితిలో ఉందని అన్పిస్తోంది. ఈ కేంద్ర బహిర్ తలం మాత్రం ద్రవ రూపంలోనే ఉంది.

ఈ ద్రవ భాగంలో అయాన్లు ఉంటాయి. అందువల్ల విద్యుత్ వాహకత్వం కల్గి ఉంటాయి. ఈ అయాన్ల చలనంవలన భూఅయస్కాంత క్షేత్రం ఉత్పన్నమయి ఉంటుందని అనుకుంటున్నారు. ఇది మనకు తెలిసిన డైనమో సిద్ధాంతం.

అయితే ఇది తుది వివరణ కాదు. ఎన్నో ప్రశ్నలు దీనికి సంబంధించినవి జవాబు లేకుండానే మిగిలి వున్నాయి. అసలు డైనమోలో శక్తిజనకం ఏమిటో ఇంతవరకూ తెలియలేదు.

★

**భూమి లోపలి పొరలు పైపొరల బరువుకు ఎంతో ఒత్తిడికి లోనవుతాయి. దానితో లోపలి భాగం వేడెక్కడం జరిగింది. మన అదృష్టమేమిటంటే ఈ వేడి న్యూక్లియర్ చర్యలు జరిగేందుకు కావలసినంతగా వేడి ఎక్కలేదు. అలా జరిగి ఉంటే భూమి కూడా ఒక నక్షత్రం అయి ఉండేది.**

---

(9వ పేజీ తరువాయి)

"ఇదీ ఒకందుకు మంచిదే అయింది. మా అమ్మకు వంట్లో బాగుండటం లేదు. కొంతకాలంపాటు వారికి ఆడ సహాయం కావాలి. నేను ఆ వూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాను" అంది సంతోషంగా.

"అంటే నీకు భర్తా, నీ సంసారంకన్నా నీ తల్లిదండ్రులే ముఖ్యమా? నీవు నీ రాబడిని ఎవరికి ధారపోసినా నేను నిన్నేమీ అనలేదు. వాళ్ళకోసమని నువ్వు వేరేచోటుకి వెళ్ళిపోతావా? మరి నీ తల్లిదండ్రులే నీకు ముఖ్యమనుకుంటే పెళ్ళి ఎందుకు చేసుకున్నట్లు?"

ఇద్దరూ వాదించుకున్నారు.

"నేను శాశ్వితంగా తెగతెంపులు చేసుకోవడం లేదు. మీకు మీ అమ్మానాన్నా అంటే ఎంత గౌరవమో నాకూ అంతే. మీరు వారిని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. అదే పని నేను చేస్తే తప్పు ఏముంది?"

"తప్పులేదా? కన్నవారికోసం నీ సంసారాన్నే వదులుకుంటావా? అంతగా వారిమీద నీకు అభిమానం వుంటే వారిని ఏ వృద్ధాశ్రమంలోనో చేర్చు. నెలనెలా వారికి డబ్బు పంపించు."

"బాగుంది. ఆ పని ముందు మీరు చేయండి" అంది.

* * *

వాళ్ళిద్దరు తాత్కాలికంగా విడిపోయారు.

కుమార్తె భర్తను తన సంసారాన్ని వదిలిరావడం వెంకటరావు హర్షించలేదు. "నీవు చేసింది తప్పు. ఇప్పటికైనా గ్రహించి నీ కాపురాన్ని నిలబెట్టుకో" హితబోధ చేశాడు.

"ఆ మొండి దానితో నీకేం పని? విడాకులిచ్చి వేరే పెళ్ళి చేసుకో" అంటూ మోహనరావుకి ఎందరో సలహాఇచ్చారు.

"నీవు మొండి దానివి. తల్లిదండ్రుల మీద నీకు ఆదరాభిమానాలు వుండొచ్చు. కాని ఇంత బరితెగిస్తావా?" అంటూ అపర్ణ పెళ్ళికి కారకుడైన చంద్రశేఖరం చెప్పి చూశారు.

"మొండితనం పనికిరాదు. మేము నేడు వుంటాం. రేపు పోతాం. ఆ తరువాత నీవు అక్కడికి వెళ్తే ఆదరిస్తారా వాళ్ళు. జీవితాంతం భర్త విడిచిన దానివన్న ముద్రతో ఎలా జీవించగలుస్తావు?" అంటూ తల్లి చెప్పింది.

* * *

ఒక కొడుకు తన కన్నవారిని కంటికి రెప్పలా చూసుకొనగా లేనిది అదే పని ఒక కూతురు చేస్తే నేరమా? నేను మొండిదాన్ని కాను అనుకుంది అపర్ణ.

సువర్ణ వారిద్దరిని కలవాలని ప్రయత్నించింది. తన మరిది పెళ్ళి మిషతో ఇద్దరిని కలిసి రమ్మనుమని ఆహ్వానం పంపింది. రంగధామ్ మాట తీసేయలేక మోహనరావు అపర్ణ దగ్గరకొచ్చి "పెళ్ళికి నాతో వస్తావా?" అని భార్య నడిగాడు. అపర్ణ వెంటనే బయలుదేరింది. వారిద్దరిని ఒకేచోట చూసి వెంకటరావు దంపతులు పొంగిపోయారు.

రంగధామ్ సువర్ణా కూడా ఆనందించారు. మా మాటకు గౌరవమిచ్చారు. మీరిలా కలకాలం కలిసి వుండాలన్నదే మా కోరిక అన్నారు వాళ్ళు.

కాని వారు తలచినది సాధించలేకపోయారు.

ఒకరు నింగి అయితే వేరొకరు నేల. అవి రెండూ ఒక చోట కలిసాయనే భ్రమ కలుగుతుంది. నింగి నేలకు దిగలేదు. నేల నింగిమీదకు ఎక్కలేదు. ★